శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త



## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి

**నెల్లూరు సిటీ, అక్టోబర్ 25, ప్రభాతవార్త** జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీటీడీ స్థానిక సలహా మండలి చైర్‌పర్సన్ ప్రశాంతిరెడ్డి దంపతులు, నెల్లూరులోని వీపీఆర్ కన్వెన్షన్‌లో జరిగిన జడ్పీ మాజీ చైర్మన్‌బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి కుమారుడు గహన్‌రెడ్డి, తేజస్విల నిశ్చితార్థ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా గహన్, తేజస్విలను వేమిరెడ్డి దంపతులు ఆశీర్వదించారు. ఈ వేడుకలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, పలువురు ఎమ్మెల్సీలు, వైసీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాగుంట లేఅవుట్‌లోని జేకే రెడ్డి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన జేకే రెడ్డి సతీమణి సులోచనమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష తో పేదలకు కార్పోరేట్ వైద్యం



**సంగం అక్టోబర్ 25 ప్రభాతవార్త** సంగం మండలం సిద్ధీపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు నాగరాజు, ఎంపిడిఓ గోపి మాట్లాడుతు జగనన్న ఆరోగ్య సురక్ష తో పేదలకు కార్పోరేటు వైద్యం అందుతుందని అన్నారు. వాలింటర్లు గ్రామం మొత్తం సర్వే చేసి అనారోగ్యవంతులను గుర్తించి వారికి కార్పోరేటు వైద్యం అందించడం అద్భుతమైన కార్యక్రమం అని అన్నారు. వైద్యశిబిరంలో పరీక్షలు చేసి అవసరమైన వారికి కార్పోరేటు వైద్యం కూడా అందివ్వనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, విఒపిఆర్‌డి రమేష్‌బాబు, ఎన్‌ఆర్‌జిఎస్ ఎపిఓ సురేష్, గ్రామ సర్పంచ్ బండ్ల ప్రసూనా , సచివాలయ సిబ్బంది, వైద్యసిబ్బంది, వాలింటర్లు పాల్గొన్నారు.

## బోధనపై ప్రత్యేక దృష్టి పెట్టండి



**అనంతసాగరం, అక్టోబర్25, ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు విద్యార్థుల బోధనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులకు మండల జడ్పీటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి సూచించారు. బుధవారం అనంతసాగరం మండలం మంచాలపల్లి జంగాల కాలనీ ఉన్నతపాఠశాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఎండిఓ ఎం.బాలకృష్ణారెడ్డి విద్యార్థులకు గ్రౌండ్ లేక ఇబ్బందులు పడుతున్నారని, వంటగది ఏర్పాటు చేయాలని జడ్పీటిసి సభ్యులను ఆయన కోరారు. స్పందించిన ఆయన జడ్పీ నిధుల్లో గ్రౌండ్‌లెవల్‌కు , వంటగది నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం జడ్పీటిసి సభ్యులు రాపూరు వెంకటసుబ్బారెడ్డి విద్యార్థులతో ముచ్చటించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరరావ్, ఉపాధ్యాయులు అల్లంపాటి మల్లిఖార్జునరెడ్డి పాల్గొన్నారు.

## మాలకొండలో తిష్టవేసిన సమస్యలు





**వలేటివారిపాలెం అక్టోబరు 25, ప్రభాతవార్త** మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారి ఆలయానికి ప్రతి శనివారం వేలసంఖ్యలో భక్తులు రాకపోకలు చేస్తుంటారు. ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి నేతృత్వంలో అధికారులు వీరికి ఉచిత దర్శనంతోపాటు అన్నదాన కార క్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. గతంలో వందల సంఖ్యలో బఫే సిస్టంలో జరిగే ఈ అన్నాదాన కార్యక్రమం ప్రస్తుతం వేల సంఖ్యలో తిరుపతిని ఆదర్శంగా నిర్వహిస్తున్నారు. ఇందుకోసం పలువురు స్వచ్ఛంధంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో భక్తులు హర్షం అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. అయితే దైవదర్శన సమయంలో ఎదురయ్యే పలు ఇబ్బందులు పరిష్కరించాల్సిందిగా పలువురు భక్తులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

**ఎ ఒడమావిగా ఆలయ పునర్నిర్మాణం:** కొండపైన అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం ఏళ్లతరబడి ఎండమావిగా తయారైంది. రెండుమూడు సార్లు టెండర్లు పిలిచారు. కొండపైన నిర్మాణ వ్యయం అధికమవుతుందని భావించి టెండరుదారులు వెనుకాడినట్లు తెలుసు ంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనడంలో అధికారులు విఫలమైనారు.

**అడ్రసులేని లిఫ్ట్ సిస్టం:** అమ్మవారి ఆలయంకు వచ్చే భక్తుల సౌకర్యార్థం లిఫ్టు సిస్టమ్ ఏర్పాటుచేయాలని స్థానిక ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి సంబందిత అదికారులుకు సూచించారు. ఇందుకు సంబందించిన ఇంజనీరింగు అధికారులు ఎస్టిమేషన్ వేశారు. అది ఎటుపోయిందో అడ్రసులేదు.

**తిరిగి రావడం చాలా కష్టం:** భక్తులు స్వామివారి దర్శనానంతరం శివాలయం, కేశఖండనశాల మీదుగా తిరిగి బయటకి రావాల్సి ఉంది. అయితే శివాలయం నుంచి తిరిగి వచే ్చటపుడు గల మెట్లు లంబమార్గంలో ఉన్నాయి. వీటిని ఎక్కిరావాలంటే చాలా కష్టం. వృద్ధులు, రోగులు, వికలాంగులుకు అసలు సాధ్యం కాదు. దీంతో చాలామంది దర్శనానికి వెళ్లలేకపోతున్నారు. మరికొందరు భక్తులు ప్రధాన ద్వారం నుంచే బయటికి వెళ్లడానికి అనుమతించమని సిబ్బందిని బ్రతిమిలాడు కుంటున్నారు. ఈ విషయంలో లిఫ్టు సిస్టమ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి సూచన కార్యరూపం దాల్చలేదు.

**అమ్మవారి ఆలయదారిని విస్తరించాలి:** లక్ష్మీఅమ్మవారి ఆలయంకు వెళ్లే మార్గమధ్యంలోని మెట్లదారి కొంతదూరం వరకు దర్శనానికివెళ్లే భక్తులుకు తిరిగి వచ్చే భక్తులకు ఒకటే దారి. వందల, వేలు సంఖ్యలో భక్తులు ఈ దారిన రాకపోకలకు ఇబ్బందిపడుతున్నారు. వచ్చేవాళ్లు, పోయే వాళ్లు ఎదురెదురు తగులుతున్నారు. దీనితో భక్తులు అసహనానికి గురవుతున్నారు. ఏళ్లతరబడి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ దారి పక్కనే కొంతఖాళీ స్థలం ఉంది. దీనిని బాగుచేసి మెట్లదారిని విస్తరించొచ్చు. ఇందుకు పెద్దగా ఆర్ధిక, ఆర్థికేతం ఇబ్బందులు ఉండవు. కేవలం అధికారులు దృష్టిసారిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

**వాహనపార్కింగ్ షెడ్ వసతిలేదు:** ప్రతి శనివారం వేల సంఖ్యలో రకరకాల వాహనాలు కొండపైకి రాకపోకలు చేస్తుంటాయి. ప్రతి వాహనం పార్కింగ్ రుసుము చెలి ్లస్తుంది. అయితే కొండపైన ఈ వాహనాలు నిలబడడానికి పార్కింగు వసతి లేదు. ఎండా వాన వాహనాల మీదనే ఉంటుందని, రుసుము చెల్లించినా ఫలితం లేదని వాహనదారులు వాపోతున్నారు.

**రెండోఘాట్ ఏర్పాటు చేయాలి:** కొండపైనుంచి కొండకిందకి సుమారు 3కి.మీ దూరంలో ఘాట్ రోడ్డు ఉంది. వాహనాల రాకపోకలకు ఇది ఒకటే ఘాట్ రోడ్డు. గతంలో మాజీమంత్రి స్వర్గీయ దివి కొండయ్య చౌదరి ఆధ్వర్యంలో కొండపైకి తారు రోడ్డు ఏర్పాటు చేశారు. 2012లో మాజీ మంత్రి మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.2కోట్లు వెచ్చించి ఈ రోడ్డును బలోపేతం చేశారు. ప్రస్తుతం భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం రాకపోకలకు ఈ ఘాట్ రోడ్డు చాలడంలేదు. రెండో ఘాట్ రోడ్డు వేయాల్సిందిగా పలువురు భక్తులు సూచిస్తున్నారు.

**శివాలయాన్ని అభివృద్ధిపరచాలి:** స్వామివారి దర్శనానంతరం తిరుగుప్రయాణంలో గల దారిలో ఒక కొండ గుహలో శివాలయం ఏర్పాటు చేశారు. ప్రతి భక్తుడు ఈ ఆలయాన్ని సైతం సందర్శిస్తుంటారు. దర్శనానికి ఇబ్బందిగా ఉంది. ఈ ఆలయాన్ని మరమ్మత్తులు చేపట్టాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

**సెల్‌ఫోన్‌ల పట్ల అప్రమత్తం:** మాలకొండ ఆలయ ప్రాంగణంలో సెల్ ఫోన్ చిత్రీకరణ నిషేదించినట్లు ఆలయ కమీషనర్ కె.బి శ్రీనివాసరావు ప్రకటించారు. అయితే ప్రతిభక్తుడు సెల్‌ఫోన్‌తో గర్భగుడిలోకి ప్రవేశిస్తున్నారు. చాలా మంది గర్భగుడిలో ఫోటోలు తీస్తున్నారు. ఈ విషయము పలువురు సిబ్బంది గమనించినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఆ తరువాత సోషల్ మీడియాలో హల్‌చల్ అవుతున్నాయి. వాస్తవానికి ఈ చిత్రీకరణ నిలువురించడానికి ఒక ఉద్యోగికి ప్రత్యేక బాధ్యతలు కేటాయించాలి. తిరుమల భక్తులలాగా దర్శనానికి పోయే భక్తులు నుంచి ముందుగా ఫోన్‌లు సేకరించి దర్శనానంతరం తిరిగి సదరు భక్తులకు అందించే ఏర్పాటుచేయాలి.

**ఖాళీగా రెండు రూములు:** షాపి ంగ్ కాంప్లెక్స్ వద్ద రెండు రూములు ఖాళీగా ఉన్నాయి. భక్తుల రద్దీ సమయాలలో లడ్డుకౌంటర్ దగ్గర క్యూ రద్దీగా ఉంటుంది. అలాంటి సందర్భాలలో ఈ గదులు ఉపయోగించొచ్చు. లేదా ఇతరత్రా అవసరాలకు వినియోగంచవచ్చు ఆ దిశగా ఆలోచించాలి.

**సమస్యల పరిష్కారానికి కృషి: ఈవో శ్రీనివాసరావు**

భక్తుల సేవే పరమావధిగా పనిచేస్తున్నామని ఆలయ కమీషనర్ కె.బి శ్రీనివాసులు అన్నారు. దశల వారీగా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు ఆయన వివరించారు.

## నవంబర్2న మెగా జాబ్‌మేళా

**ఆత్మకూరు, అక్టోబర్25, ప్రభాతవార్త :** నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా త్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి నడుంభిగించారు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా మరో జాబ్‌మేళానిర్వహణకు సిద్ధమయ్యారు. టెన్త్, ఇంటర్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, పిజి, బిటెక్, డిప్లమా ఇన్ మెడికల్, ఫార్మసి, బిఎస్సీ కెమిస్ట్రీ లాంటి వివిధ చదువులు పూర్తి చేసిన యువతీ యువకులకోసం ఆత్మకూరులో ని ఆంధ్రా ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో నవంబర్2న దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి జయంతి రోజున నిర్వహించబడుతుందని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఈజాబ్‌మేళాను నాత్మకూరు నియోజకవర్గంతోపాటు నెల్లూరుజిల్లాలోని యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# వైభవంగా నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన





**కోవూరు, అక్టోబర్25 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో స్వామివార్ల పున:ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా భక్తుల జైజై ధ్వనుల మధ్య ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి, దేవస్థాన వాసునత సిద్దాంతి పరాంకుశం అనంత పద్మనాభ ప్రసాద్ స్వామి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు, శ్రీనివాసాచార్యులు, కృష్ణమాచార్యులు, రాఘవాచార్యులు నాగరాజుస్వామి, భాను స్వామి, రుత్వికులు ఉన్నారు. ఈ ధ్వజస్తంభ నూతన ప్రతిష్టాపన కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



**విమాన శిఖర నూతన ప్రతిష్ట**

గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో మహాకుంభాభిషేకంలో భాగంగా విమాన శిఖర నూతన ప్రతిష్ట అభిషేక కార్యక్రమాలను రుత్వికుల పర్యవేక్షణలో సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శిఖర కలశ ప్రతిష్టాపన, అభిషేక కార్యక్రమాల్లో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిషేకంలో పాల్గొన్న భక్తులందరికీ ఆలయ చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భారీస్థాయిలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి, దేవస్థాన వాసునత సిద్దాంతి పరాంకుశం అనంత పద్మనాభ ప్రసాద్ స్వామి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులు, శ్రీనివాసాచార్యులు, కృష్ణమాచార్యులు, రాఘవాచార్యులు నాగరాజుస్వామి, భాను స్వామి, రుత్వికులు ఉన్నారు.

# అక్రమ తవ్వకాలపై మైనింగ్ అధికారుల మెరుపు దాడులు



**సైదాపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త** సైదాపురం మండలంలో జరుగుతున్న అక్రమ మైనింగ్ తెల్లరాయి తవ్వకాలపై జిల్లా మైనింగ్ అధికారి శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు బుధవారం సాయంత్రం మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రెండు ఇటాచి మిషన్‌లు, ఒక టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌కుమార్ మాట్లాడుతూ సైదాపురం మండలంలోని తోకలపూడి, లింగసముద్రం, చాగణం, అనంతమడుగు, సైదాపురం, పెరుమాళ్ళపాడు, పాలూరు, చాగణంరాజుపాలెం, గ్రామాల్లో అక్రమమైనింగ్ తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. సైదాపురం గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో ఎటువంటి అనుమతులు లేకుండా తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్న రెండు ఇటాచి మిషన్‌లు, ఒక టిప్పర్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ముఖ్యంగా పంట పొలాల్లో తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తే పొలం యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అనుమతులు లేకుండా ఖనిజాన్ని వెలికి తీస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సైదాపురం గ్రామ పరిధిలోని లింగసముద్రం రోడ్డు సమీపంలో ఓ తోటలో యంత్రాలతో వెలికి తీసిన తెల్లరాయిని ఆయన పరిశీలించారు.

# బహిరంగసభను జయప్రదం చేయండి



**వింజమూరు, అక్టోబర్25, ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరి అధ్యక్షతన నెల్లూరులో నవంబర్18న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని జిల్లా బిజెపి అధ్యక్షుడు సీపారెడ్డి వంశీధర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వింజమూరులోని విఆర్ ఫంక్షన్‌ప్లాజాలో బిజెపి మండల పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వంశీధర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ బిజెపి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలను స్వీకరించిన తర్వాత పార్టీని గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేసేందుకు నేతలతో కలసి ప్రత్యేక సమావేశాలతో కమిటీలను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురంధరేశ్వరి నెల్లూరువస్తున్న సందర్భంగా జిల్లాలోని ప్రతి మండలంలో బిజెపి నేతలతో సమావేశాలు నిర్వహించి తొలి బహిరంగ సభను జయప్రదం చేసేందుకు సన్నాహాలు ప్రారంభించామన్నారు .విశ్వకర్మజయంతిని పురస్కరించుకొని ప్రధాని నరేంద్రమోడి విశ్వకర్మయోజనా పథకాన్ని సుమారు 1300కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారన్నారు. ఈ పథకం కింద 18రకాల చేతివృత్తుల వారికి రుణసాయం అందించేందుకు వీలుంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారు ఎంపికైన అభ్యర్థులకు వారం నుండి15రోజులపాటు శిక్షణ ఉంటుందని ఈకాలంలో రోజుకు 500రూపాయలు వేతన రూపంలో ఇస్తారన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత ధృవీకరణ పత్రాలు అందజేస్తారన్నారు. వాటి ద్వారా బ్యాంక్‌ల్లో ఎలాంటి పూచీకత్తులు లేకుండా లక్షరూపాయల రుణాని ్ని పొందవచ్చన్నారు. సకాలంలో 5శాతం వడ్డీతో ఆరుణాన్ని చెల్లిస్తే మరుసటి సంవత్సరం రెట్టింపు రుణం బ్యాంకుల ద్వారా పొందచవ్చన్నారు. బ్యాంక్‌నుండి పొందిన రుణసాయంతో వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలన్నారు. ఉదయగిరి నియోజకవర్గ పరిధిలో విశ్వకర్మయోజనా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకునేవారు 9052744833నెంబర్‌ను సంప్రదించి మరిన్ని వివరాలు పొందాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పులిచర్ల వెంకటనారాయణరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కదిరి వెంకటరంగారెడ్డి, సీనియర్ నాయకులు గున్నం ప్రసాద్‌రెడ్డి, ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల ఇన్‌చార్జ్ బుజ్జిరెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు దేగా మధు, మండల ఉపాధ్యక్షుడు గంగిశెట్టి హాజరత్తయ్య, ప్రధాన కార్యదర్శి మెంటా రమేష్, సీనియర్ నాయకులు మద్దూరు నాగేశ్వర్‌రెడ్డి, మూలి బాలకృష్ణారెడ్డి, అంబటి ఈశ్వర్‌రెడ్డి, రేవునూరి వెంకటకృష్ణారెడ్డి, పలసాని నర్సింహారెడ్డి, అన్నపురెడ్డి మురళీధర్‌రెడ్డి, మండల యువమోర్చా అధ్యక్షుడు దినేష్‌రెడ్డి, విశ్వకర్మ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లెక్కల రాజశేఖర్‌రెడ్డి, నక్కా వెంకటసుబ్బారెడ్డి , బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష కుంకుమార్చన



**కోవూరు, అక్టోబర్25 ప్రభాతవార్త :** కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం ప్రాత:కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు మనోహర్ శర్మ ఆధ్వర్యంలో అభిషేక పూజలను నిర్వహించారు. అనంతరం అమ్మవారికి 108 బంగారు పుష్పాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పచ్చిపాల శ్రీనివాసులురెడ్డి-కమలమ్మ, మహేంద్రరెడ్డి-మమత దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తల మండలి సభ్యులు ఆలూరు శ్రీనివాసులురెడ్డి, ఆలూరు అనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ స్వరూప్‌కుమార్‌రెడ్డి, భక్తులు ఉన్నారు.

## అంతర్ జిల్లాల ఆర్చరీ పోటీల్లో సత్తా చాటిన జిల్లా క్రీడాకారులు

### - ఎనిమిది పతకాలు కైవశం



**నెల్లూరు, అక్టోబరు25 ప్రభాతవార్త-విద్య** ఈనెల 21నుండి 24 వరకు కడప జిల్లా వేంపల్లిలో జూనియర్స్, సీనియర్ అంతర్ జిల్లాల అర్చరీ ఛాంపియన్‌షిప్ పటీల్లో జిల్లా క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనపరిచి 8 పతకాలు సాధించారు. బాలికల విభాగం జూనియర్ ఇండియన్ రౌండ్‌లో వై.దీత్యా చండిక సిల్వర్ పతకం, బాలుర జూనియర్ విభాగంలో వెంకటలోకేష్ బ్రాంజ్ పతకం సాధించారు. అలాగే పురుషుల సీనియర్ ఇండియన్ రౌండ్‌లో జి.వెంకటలోకేష్ సిల్వర్ పతకం, స్త్రీల విభాగంలో వై.దీత్యా చండిక బ్రాంజ్ పతకనాన్ని కైవశం చేసుకున్నారు. బారుల జూనియర్ రికర్వ్‌రౌండ్‌లో కె.తరుణీష్‌జాత్యా సిల్వర్ పతకం , సీనిరయ్ రికర్వ్‌రౌండ్ పురుషుల విభాగంలో ఆర్.సాయిమౌర్య బంగారు పతకాన్ని కైవశం చేసుకోగా కె.తరుణీష్ జాత్యా సిల్వర్ పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులకు జిల్లా అర్చరీ అసోసియేషన్ అధ్యక్ష్య, కార్యదర్శులు పల్లంరెడ్డి శ్రీహర్ష, పావురాల వేణులు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో వీరు మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.

## బోగోలు మండలాన్ని కరవు మండలంగా ప్రకటించండి



**బిట్రగుంట, అక్టోబరు 25 ప్రభాతవార్త** బోగోలు మండలంలో వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్,రబీ సీజన్‌లు దాటిపోవడంతో ఈ మండలాన్ని తక్షణమే కరవు మండలంగా ప్రకటించాలని మండల సిపియం కార్య దర్శి తుమ్మల వెంకయ్య తహశీల్దార్ హేమంత్ కుమా ర్‌కు విజ్ఞప్తి చేశారు. మండల తహశీల్దార్ కార్యా లయంలో బుధవారం సిపియం, సిఐటియు నేతల ఆధ్వర్యంలో పలు సమస్యలపై వినతి పత్రాన్ని ఆయనకు సమర్పించారు. వర్షాభావ పరిస్థితుల వల్ల వ్యవసాయ పనులు సాగక వ్యవసాయ కార్మికులు పనులు లేక ఎ స్తులతో వుంటున్నారని వారిని ఆర్థికంగా ఆదుకోవాల న్నారు. ట్రూ అప్ చార్జీల పేరుతో 2015 నుండి 2018 సంవత్సరం వరకు వాడిన విద్యుత్‌కు ఇప్పుడు అదనపు చార్జీల పేరుతో భరించలేని కరెంట్ బిల్లులు వస్తున్నాయని వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలకు నేరుగా విడుదల చేసి గ్రామాల్లో పారిశుధ్య పనులు మెరుగుపెడేలా చూడాలన్నారు. పెట్రోల్,డీజల్ ధరలు తగ్గించాలని, అర్హులైన వారందరికి పక్కా గృహాలు మంజూ చేసి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించి గృహ నిర్మాణాలు జరిగేలా చూడాలని, పలు డిమాండ్లతో వినతి పత్రాన్ని అందించారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

**బిట్రగుంట, అక్టోబరు 25 ప్రభాతవార్త** జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్ పేర్కొన్నారు. బోగోలు మేజర్ పంచాయతీలోని బిట్-3 సచివాలయ పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద వాడికి ఇంటి వద్దకే మెరుగైన వైద్యాన్ని అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు. పలు రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు పర్యవేక్షణలో జరిగిన ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్ది బోయిన కీర్తన, కోఆప్షన్ మెంబర్ నాయబ్‌రసూల్, మండల గృహ సారధుల కన్వీనర్ కర్తం సురేంద్రరెడ్డి, బోగోలు ఉపసర్పంచ్ మునగాల జనార్ధన్‌రెడ్డి, పార్టీ నేతలు పర్రి అంకులయ్య, మేకల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఊరేగింపులో దగుమాటి కృష్ణారెడ్డి

**కావలి, అక్టోబరు 25 ప్రభాతవార్త** కావలి పట్టణం సంకులవారి తోటలోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో అమ్మవారికి మహిళలు, భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పొంగళ్ళతో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, మాజీ ఎయంసి చైర్మన్ గ్రంధి యానాదిశెట్టిలకు మాజీ కౌన్సిలర్ ప్రళయకావేరి మల్లికార్జున, కళ్యాణ్ వారి మిత్ర బృందం ఘనంగా స్వాగతం పలికారు. వారిని దుశ్శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు అమ్మవారికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గౌరవరం గ్రామంలో 21 మద్యం బాటిళ్లు పట్టివేత

**కావలి రూరల్, అక్టోబరు 25 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామానికి చెందిన తుమ్మల మాల్యాద్రి అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా మద్యం అధిక రేట్లకు అమ్ముతున్నట్లు సమాచారం అందడంతో కావలి రూరల్ ఎస్ఐ సుమన్ తన సిబ్బందితో బుధవారం దాడి చేశారు. ఈ దాడిలో అతని వద్ద నుండి 21 క్వార్టర్ మద్యం బాటిళ్ళను, 1700 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి తుమ్మల మాల్యాద్రిని రిమాండ్‌కు పంపడం జరిగిందని కావలి రూరల్ పోలీసులు తెలిపారు.

## మున్సిపల్ పాఠశాలలో పూర్వ ప్రధానోపాధ్యాయులకు సత్కారం




**కావలి రూరల్, అక్టోబరు 25 ప్రభాతవార్త** కావలి వెంగళరావునగర్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ పాఠశాలలో పనిచేసిన పూర్వ ప్రధానోపాధ్యాయులు వి.సుబ్బారావును అదే పాఠశాలలో బుధవారం పాఠశాల పేరెంట్స్ కమిటీ, మున్సిపల్ పాఠశాల, ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యాయులు దుశ్శాలువాలతో, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మున్సిపల్ పాఠశాలలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ గోళ్ళ అమరజ్యోతి, వైస్ చైర్మన్ సయ్యద్ ఘనీబాషా, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్, ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహబూబ్ మస్తాన్, ఉపాధ్యాయులు టి.కొండారెడ్డి, ఐ.శ్రీనివాసులు, షేక్ అంజాద్ అలీ, అరుణకుమారి, మృదుల, విజయలక్ష్మి, షేక్ సాబీరా, శ్రీలక్ష్మి, రజని, శాంతకుమారి, ఆయాలు షేక్ జరీనా, వీరమ్మ, వంట మాస్టర్ బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

## అరగల వెంకటేశ్వర్లను పరామర్శించిన మాలేపాటి

**కావలి రూరల్, అక్టోబరు 25 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయతీ హరిజనవాడకు చెందిన తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన అరగల కమలమ్మ భర్త వెంకటేశ్వర్లు అనారోగ్యంతో వున్న విషయాన్ని తెలుసుకుని బుధవారం వారి నివాసానికి వెళ్లి కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాలేపాటి వెంట కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, నాయకులు వాయిల శ్రీనువాసులు, సోమయ్యగారి రమణ, గోపాలరావు, నరసింహరావు, గోళ్ళ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## డిసిపల్లి సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష

**మర్రిపాడు, అక్టోబర్25, ప్రభాతవార్త** : మండలంలోని డిసిపల్లి సచివాలయ పరిధిలో మంగళవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపిడిఒ నాగమణి, తహసిల్దార్ ఆనందరావ్, మండల వైద్యాధికారి గోపినాథ్, మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, వైఎస్ఆర్ సిపి నెల్లూరు జిల్ల ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెవుల శ్రీనివాసులు, డిసిపల్లి సర్పంచ్ రేవూరు సుప్రజ, వైసిపి నాయకులు, సీనియర్ పాత్రికేయులు చిట్టెం శ్రీనివాసులు, రేవూరు గోపి, నందవరం సర్పంచ్ రామ్మోహన్, వైద్యసిబ్బంది, హెల్త్ సూపర్‌వైజర్స్ , సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు, కన్వీనర్‌లు, గృహసారథులు , గ్రామస్తులు పాల్గొన్నారు. మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని , సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు ఆనందాన్ని కల్పించాలనే గొప్ప సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా ప్రతి ఇంట్లోని కుటుంబ సభ్యులకు అవసరమైన 7రకాల పరిక్షలు చేసి వారి ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సంపూర్ణ వైద్యం అందిస్తున్నారన్నారు. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మండల వైద్యాధికారి గోపినాథ్ మాట్లాడుతూ దేశచరిత్రలోనే ప్రజల వద్దకే వైద్యసేవలను తీసుకువచ్చి ఎపి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదర్శవంతంగా నిలిచారని గతంలో ప్రజలు డాక్టర్స్ కోసం ఎక్కడికో వెళ్ళేవారని ఇప్పుడు ఈకార్యక్రమంలో భాగంగా ప్రజలకోసం డాక్టర్స్ మన గ్రామానికే వచ్చారన్నారు. ఈకార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, అక్టోబర్25 ప్రభాతవార్త** : కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కనకదుర్గాదేవి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. బుధవారం గ్రామోత్సవ కార్యక్రమం సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం నేడే

**వింజమూరు, అక్టోబర్25, ప్రభాతవార్త** : వింజమూరు లోని 3వ సచివాలయ పరిధిలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందని మండల వైసిపి కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులురెడ్డి తెలిపారు . వింజమూరులోని చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహి స్తారన్నారు. ఈసందర్భంగా వైసిపి అందిస్తున్న సంక్షేమ ఫలాలను వివరిస్తారన్నారు. ఈకార్యక్రమానికి జడ్పీటిసి సభ్యులు, సొసైటీ అధ్యక్షులు , డైరెక్టర్లు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వైసిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎస్సీ,ఎస్టీ బిడ్డల పట్ల జగనన్న కక్ష సాధింపు తగదు




**కావలి, అక్టోబరు 25 ప్రభాతవార్త** బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎస్సీ,ఎస్టీ బిడ్డల పట్ల జగనన్న ప్రభుత్వం వచ్చినప్పటి నుండి కక్ష సాధింపు చర్యలు చేపట్టిందని ఇది తగదని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మల్లి మాట్లాడారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వం 2008 సంవత్సరం నుంచి బెస్ట్ అవైలబుల్ స్కూలును 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు కార్పొరేట్ స్కూళ్ళలో చేర్చించి ఆ డబ్బులు సంవత్సరానికి 50 వేల రూపాయలు ప్రభుత్వమే చెల్లించిందన్నారు. ఆ విధంగా 2019 వరకు కొనసా గిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎస్సీ,ఎస్టీ పథకాలను రద్దు చేసిన విధంగానే ఈ పథకాన్ని కూడా రద్దు చేశారన్నారు. అంతేకాకుండా పిల్లలు బకాయిలు వుంటే ఆయా స్కూళ్ళ యాజమాన్యాలు పిల్లల దగ్గరే వసూలు చేయించారన్నారు. జిల్లాలో 2 వేల మంది దళిత, గిరిజన పిల్లలు 5వ తరగతి వరకు కార్పొరేట్ స్కూళ్ళలో వున్నప్పటికీ ఈ పథకం రద్దు చేయడం వల్ల పాఠశాలల నుండి పిల్లలను అర్ధాంతరంగా బయటకు పంపించి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై విజయానంద్ అనే తల్లిదండ్రులు కమిటీ ద్వారా హైకోర్టులో కూడా దావా వేసి గెలిచారన్నారు. హైకోర్టులో కూడా జగన్మోహన్‌రెడ్డి ఈ పథకం అమలు చేయకూడదని కోట్ల రూపాయలు లాయర్లకు ఇచ్చి వాదనలు జరిపించారన్నారు. సుప్రీం కోర్టులో అప్పీలు చేశారన్నారు. బేలుదారి, కూలి పనులు. చెక్కబండి కూలీలు, బేలుదారి మేస్త్రీలు ఒక కమిటీగా ఏర్పడి సుప్రీంకోర్టులో కూడా దావా వేసి గెలిచారన్నారు. సుప్రీంకోర్టులో లాయర్లకు 10 కోట్లు ఖర్చు పెట్టి వాదించి కూడా ఓడిపోయారన్నారు. అధికారులు కోర్టు ధిక్కరణకు వస్తుందని జివో నెం.61 తీసుకొచ్చి వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తామని చెబుతున్నారని తెలిపారు. ఇంత దుర్మార్గంగా చిన్న బిడ్డల పట్ల జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రవర్తించడం మంచిది కాదని హెచ్చరించారు. ఈ పథకం చంద్రబాబునాయుడు పెట్టారు కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో ఇది అమలు కాకూడదని 20 కోట్ల రూపాయలు లాయర్లకు ఖర్చు పెట్టారన్నారు. వెంటనే ఈ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జరుగుమల్లి విజయరత్నం, యం.మోహన్‌రావు, అశోక్, చలంచర్ల, లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

## 31వ వార్డులో బాబుతో నేను కార్యక్రమాన్ని చేపట్టిన మంచాల ప్రసాద్



**కావలి రూరల్, అక్టోబరు 25 ప్రభాతవార్త** కావలి పట్టణ 31వ వార్డు వైకుంఠపురంలో బుధవారం వార్డు టిడిపి ఇన్‌చార్జ్ మంచాల ప్రసాద్ ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమాన్ని చేపట్టారు. మంచాల ప్రసాద్, టిడిపి నాయకులు ప్రతి ఇంటికి, వ్యాపారస్తుల వద్దకు వెళ్లి వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను తెలియజేసే కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం మంచాల ప్రసాద్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ప్రతి ఒక్కరు నిరసన తెలిపి ఆయనకు మద్దతుగా సంఘీభావం తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు అధ్యక్షులు మక్కెన హరిబాబు, నాయకులు పులివర్తి రవీంద్ర, శోభన్, వెంగయ్య, కళ్యాణ్, సురేంద్ర, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు రుణాలు పంపిణీ సమంగా ఉండేలా చర్యలు తీసుకోండి



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త** ఎన్‌హెచ్‌ఎఫ్‌డీసీ ద్వా రా రుణాలు పొందే అర్హులైన దివ్యాంగులు అందరికి సమంగా రుణ పంపిణీ జరిగేందుకు చర్యలు తీసు కోవాలని నవ్యాంధ్ర వికలాంగుల హ క్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా, బుధవారం నెల్లూరు జిల్లా దివ్యాంగుల కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాధ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో కలిసి దివ్యాంగ దరఖాస్తు దారులు ఆవేదనను వ్యక్తం చేశారు. గత ఆగష్టు నెలలో జాతీయ ఆర్థిక అభివృద్ధి సంస్థ ద్వారా రుణాలు పొందేందుకు జిల్లా వ్యాప్తంగా 32 మంది దివ్యాంగులు దరఖాస్తులు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ దరఖాస్తులను పరిశీలించిన కమిటీ సెప్టెంబరు 25వ తేదీన ఇంటర్వ్యూలకు వెళ్లడం జరిగిందని, అయితే ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా రు ణాలను కేటాయించడం జరిగిందన్నారు. దీంతో రుణాలు పొందే లబ్దిదారులు ఆందోళనకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై నెల్లూరు జిల్లా దివ్యాంగుల కార్పొరేషన్ అధికారులను సంప్రదించగా ఇందులో తమ జోక్యం ఏ మాత్రం లేదని కమిటీ సభ్యులే ఎవరికి ఎంత రుణం ఇవ్వాలో లిఖిత పూర్వకంగా సూచించడం జరిగిందని ఆ మేరకే తాము రుణాల పంపిణీ జాబితా తయారు చేయడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాంగ లబ్దిదారులు తన దృష్టికి తేవడంతో రుణాలను పొందే అర్హులైన దివ్యాంగులకు సమన్యాయం కోసం సంప్రదించామని కాలేషా జిల్లా జాయింట్‌కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లా దివ్యాంగుల కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్‌గా మీరు ఈ రుణాలు పంపిణీ విషయమై విచారణ జరిపి దివ్యాంగ లబ్దిదారులకు సమన్యాయం చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్, ఎస్‌దాన్ భాష, జబ్బార్, నాగలక్ష్మీ, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణ కర్తకు ఘన సన్మానం



కోవూరు ఆగష్టు 25ప్రభాతవార్త కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసియున్న శ్రీకోదండరామస్వామి దేవస్థాన పునర్నిర్మాణానికి కృషి చేసిన కాటంరెడ్డి అనసూయమ్మను బుధవారం ఆలయంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి కుటుంబసభ్యులు ఆ మాతృమూర్తిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఆలయ పునర్నిర్మాణానికి తొలిబీజం వేసిన అనసూయమ్మ కాళ్ళు కడిగి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్గయ్య, మాజీ సిడిసి చైర్మన్ కృష్ణారెడ్డి, తదితరులున్నారు.

## రాయితీతో శనగవిత్తనాలు

**వలేటివారిపాలెం అక్టోబరు 25, ప్రభాతవార్త** 40శాతంతో రాయితీతో శనగవిత్తనాలు ప్రభుత్వం సరఫరా చేస్తుందని మండల ఏవో హేమంత్ భరత్ కుమార్ తెలిపారు. ఇందుకోసం ఆసక్తి, అవసరం, అర్హత గల రైతులంతా సంబందిత రైతు భరోసా కేంద్రాల వద్ద ఈ నెల 25నుంచి 31వరకు నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు. కాగ్-2 రకం విత్తనాలు పూర్తి ధర క్వింటాల్1కి రూ.14,050లు కాగా సబ్సిడీపోనూ రూ.8,430లు .జేజీ-11రకం విత్తనాలు పూర్తి ధర 8100లు సబ్సిడీపోనూ రూ.4,860లు చెల్లించాల్సి ఉందని ఏవో భరత్ కుమార్ తెలిపారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం విజయవంతం



**గంగవరం( కోవూరు), అక్టోబర్25 ప్రభాతవార్త** :కోవూరు మండలం గంగవరం గ్రామంలోని సచివాలయంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం విజయవంతం అయింది. ఈ సందర్భంగా నలుగురు వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్‌కు రెఫర్ చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా కంటి వైద్య శిబిరం నుంచి మంచి స్పందన వచ్చింది. ఈ శిబిరంలో 80 మంది వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. కళ్లద్దాల కోసం ఎంపికైన వారికి వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం కింద త్వరలో కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి , ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి , ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, సర్పంచ్ లక్ష్మీకుమారి, వైస్ సర్పంచ్ మోషా, ఎంపీడీవో శ్రీహరి, నేతలు కె. ప్రసాద్, జ్యోతి , శ్రీనివాసులురెడ్డి, చెన్నారెడ్డి, పద్మావతి, వైద్యులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఉన్నారు.

## పౌష్టికాహార ఎగ్జిబిషన్ చాలా బాగుంది చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ




**బుచ్చి అక్టోబర్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార ఎగ్జిబిషన్ పరిశీలించిన నగర చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, ఎంపిడిఒ పెంచలశ్యామ్ పరిశీలించారు. బాలామృతంతో చేసిన కేకును చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ కట్‌చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రభుత్వం గర్భవతులు, తల్లులకోసం ఐసిడిఎస్ ప్రాజక్టు ద్వారా పౌష్టికాహారం అందిస్తుందని, అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా వారికి పరీక్షలు చేయించి వారికి సూచనలు ఇవ్వడం ఎంతో మంచి కార్యక్రమం అని అన్నారు. ఈకార్యక్రమంలో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ షేక్ షాహుల్, సూపర్‌వైజర్ శకుంతల కౌన్సిలర్లు నాగరాజు,

రహమత్‌భాషా, షేక్ షకిలా బేగం, పటాన్‌నస్రీన్, మల్లారెడ్డి, పుట్టా లక్ష్మీకాంతమ్మ, కంతా అనంతమ్మ, ప్రమీలమ్మ, మోర్ల జయంతి, వైసిపినాయకురాలు బట్టాప్రవల్లిక, ఇస్కపాళెం వైసిపి నాయకులు కోడూరు మధుసూదన్‌రెడ్డి, చెర్లో సతీష్‌రెడ్డి, మోర్ల మురళీ, మోర్ల భరత్, డాక్టర్ అల్లాబక్ష స్పెషలిస్టు డాక్టర్లు, సచివాలయ సిబ్బంది, వైద్యసిబ్బంది, ఎఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎం రమణమ్మ, సిహెచ్ హైమా వాలింటర్లు పాల్గోన్నారు.

## వైభవంగా దర్బారు

**కోవూరు, అక్టోబర్25 ప్రభాతవార్త** : కోవూరులోని రైల్వే ఫీడర్స్ రోడ్డులో వెలసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి శరన్నవరాత్రుల సందర్భంగా బుధవారం అమ్మవారికి వసంతోత్సవ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నందకుమార్ స్వామి ఆధ్వర్యంలో కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దేవిశెట్టి నమ్మాళ్వార్‌శెట్టి కుమారుడు, కె. వెంకటసుబ్బయ్య కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ సందర్భంగా దర్బారు అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా మాదాల వెంకట రవి జనార్థన్, విజయలక్ష్మి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎస్. రమేష్‌బాబు, కోశాధికారి ఎం. రమేష్‌బాబు, సీహెచ్ వెంకటసుబ్బయ్య , హరి, భక్తులు ఉన్నారు.

## ఎస్ఐని సత్కరించిన వైసిపినేతలు




**బుచ్చి అక్టోబర్ 24 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పోలీస్‌స్టేషన్‌కు కొత్తగా బదలీపై వచ్చిన ఎస్ఐ మహేంద్రను రేబాల వైసిపినాయకులు మాజీ సర్పంచ్ పోశింరెడ్డి శ్రీనివాసులురెడ్డి, లఘంతోటి మస్తానయ్య, సచివాలయం కన్వీనర్ హరిప్రసాద్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు బుచ్చిరెడ్డిపాళెం మండలం పరిస్థితి గురించి వివరించారు.

## అసంఘటిత కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



కావలి, అక్టోబరు 25 ప్రభాతవార్త నెల్లూరు నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 27వ తేది జరిగే అసంఘటిత కార్మికుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్ తెలిపారు. కావలిలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సదస్సుకు సిఐటియు రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ గఫూర్, సిఐటియు రాష్ట్ర సీనియర్ నాయకులు ఉమామహేశ్వరరావులు పాల్గొంటారని తెలిపారు. మన రాష్ట్రంలో అసంఘటిత, భవన, అమాలి, ట్రాన్స్‌పోర్టు రంగంలో పనిచేసే కార్మికులు, రైస్ మిల్లు, రోడ్డు తదతర చోట్ల పనిచేసే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సదస్సులో చర్చ జరుగుతుందని తెలిపారు. భవన కార్మికులకు మన రాష్ట్రంలో సక్రమంగా పనులు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వారి వెల్ఫేర్ బోర్డులో డబ్బులు వున్నప్పటికీ కార్మికులకు ఇచ్చి ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. అంతేకాకుండా వారి బోర్డులో వున్న సుమారు 1200 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం వేరే సంక్షేమ పథకాలకు మళ్లించడం చాలా అన్యాయమన్నారు. ఆటో కార్మికులు, వీధి వ్యాపారులు కుటుంబాలు గడవక అనేక ఇబ్బందులు పడుతున్నా కేంద్ర ప్రభుత్వం వారిని ఆదుకోలేదన్నారు. ఎన్నికల సమయంలో అందరిని ఆదుకుని ఉపాధి కల్పిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్యలను, వారి ఇబ్బం దులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవన కార్మికులతో పాటు అసంఘటిత కార్మికులందరికి సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 27వ తేది జరిగే అసంఘటిత కార్మికుల రాష్ట్ర సదస్సుకు భవన కార్మికులు, ట్రాన్స్‌పోర్టు రంగంలో ఆటో కార్మికులు, చిన్న వ్యాపారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.మధుసూదనరావు, వి.బాబురావులు పాల్గొన్నారు.

## కార్పొరేటు వైద్యం ప్రజలవద్దకే తెచ్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదే

## మున్సిఫల్ చైర్‌పర్సన్‌మోర్ల సుప్రజ



**బుచ్చి అక్టోబర్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని 3,4 వార్డులకు సంబందించి డిఎల్ఎన్ఆర్ హైస్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు కార్పొరేట్ వైద్యం ప్రజల వద్దకే తెచ్చిన ఘనత ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు. ఆంధ్రరాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. నగరంలోని అన్ని వార్డ లలో వాలింటర్లు సర్వే చేసి ప్రజలకు పరీక్షలు నిర్వహించి అనారోగ్యవంతులను వైద్యశిబిరానికి తీసుకొని వచ్చి వారికి స్పెషలిస్టు డాక్టర్ల చే వైద్యపరీక్షలు చేయించి వారికి ఉచితంగా మందులు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదేనని అన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలకు ఉచితంగా మందులు అంద జేశారు. ఈకార్యక్రమంలో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ షేక్ షాహుల్, కౌన్సిలర్లు నాగరాజు, రహమత్‌భాషా, షేక్ షకిలా బేగం, పటాన్‌నస్రీన్, మల్లారెడ్డి, పుట్టా లక్ష్మీకాంతమ్మ, కంతా అనంతమ్మ, ప్రమీలమ్మ, మోర్ల జయంతి, వైసిపినాయకురాలు బట్టాప్రవల్లీక, ఇస్కపాళెం వైసిపి నాయకులు కోడూరు మధుసూదన్‌రెడ్డి, చెర్లో సతీష్‌రెడ్డి, మోర్ల మురళీ, మోర్ల భరత్, డాక్టర్ అల్లాబక్ష స్పెషలిస్టు డాక్ట ర్లు, సచివాలయ సిబ్బంది, వైద్యసిబ్బంది, ఎఎన్ఎంలు, వాలింటర్లు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన మాజీ ఎమ్మెల్యే వంటేరు



**కావలి, అక్టోబరు 25 ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరా ములు నెల్లూరు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డిని బుధవారం ఆయన కార్యాలయంలో కావలి మాజీ శాసనస భ్యులు వంటేరు వేణుగోపాలరెడ్డి, వైఎస ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రాజకీయ సల హా కమిటీ సభ్యులు వంటేరు వేణు గోపా లరెడ్డి మర్యాద పూర్వ కంగా కలిసి పూల బొకె అందజేశారు. ఆయనకు విజ యద శమి, దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## నెల్లూరు ఎంపి ఆదాలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వంటేరు



**కావలి రూరల్, అక్టోబరు 25 ప్రభాతవార్త** నెల్లూ రు పార్లమెంట్ సభ్యులు, నెల్లూరు రూరల్ నియో జకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా కావలి మాజీ ఎమ్మె ల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రాజకీయ సలహా కమిటీ సభ్యులు వంటేరు వేణుగోపాలరెడ్డి బుధవారం ఆయనను కలిసి పూలబొకె అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వం టేరు మాట్లాడారు. పేద ప్రజల అభ్యున్నతే ధ్యే యంగా పెట్టుకుని వారికి సహాయ సహకారాలు అందజేస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకుంటూ ఉన్నత పదవులు అలంకరించాలని కోరారు.

## ప్రజలందరూ ఆరోగ్యంగా వుండేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష



**కావలి, అక్టోబరు 25 ప్రభాతవార్త** ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా వుండేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టి వైద్యాన్ని అందిస్తున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని 28,30 వార్డులకు సంబంధించి కావ లి రైల్వే రోడ్డులోని వెటర్నరీ హాస్పిటల్ ఆవరణలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని విచ్చేసిన రోగులతో వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులకు సూచిం చారు. అనంతరం పౌష్టికాహారాన్ని బాలింతలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి పెద్దపీట వేశారన్నారు. పేద వారికి కార్పొరేట్ వైద్యాన్ని అందించి రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్నదే జగనన్న లక్ష్యమన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి వాటిని సమర్ధవంతంగా అమలు చేస్తున్న సియం జగన్మోహ న్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు కనమర్లపూడి వెంకట నారాయణ, అమరా వేదగిరి సుబ్బరాయుడుగుప్తా, తిరివీధి ప్రసాద్, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, పొనుగోటి అనూరాధ, వడ్లమూడి వెంకటేశ్వర్లు, మండలి కృష్ణారావు, వైద్యులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదోన్నతులు పొందిన అంగన్‌వాడీలకు ఎమ్మెల్యే అభినందనలు



**ఆత్మకూరు, అక్టోబర్25, ప్రభాతవార్త :** ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఆయాలుగా విధులు నిర్వహిస్తు అంగన్‌వాడీ టీచర్లుగా పదోన్నతులు పొందిన ఇరువురు అంగన్‌వాడీ టీచర్లను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అభినందించారు. బుధవారం నెల్లూరులోని మేకపాటి క్యాంప్ కార్యాలయంలో పదోన్నతులు పొందిన చేజ ర్లకు చెందిన ఎస్.దేవి, సంగం మండలం జెండాదిబ్బకు చెందిన మల్లిక చెంచమ్మలకు పదోన్నతలు పొం దినట్లు ఉత్తర్వులు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బా లింతలు , చిన్నారులు, గర్భిణీలకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని అందించేందుకు , చిన్నారులకు ప్రీస్కూల్ విద్యను బోధించేందుకు ఏర్పాటు చేసిన అంగన్‌వాడీలను పటిష్టంచా నిర్వహించాలని వారికి సూచించారు.

## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**వలేటివారిపాలెం అక్టోబరు 25, ప్రభాతవార్త** మండలంలోని చుండి గ్రామ నివాసి వైసీపీ సీనియర్ నేత ఇరపని అంజయ్య కుమారుడు అఖిల్ మరియు మాజీ సర్పంచ్ పూలిగుంట మాల్యాద్రి మనవరావు చిరంజీవి అర్చనల వివాహాలకు కందుకూరు ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి హాజరైనారు. నూతన వధూవరులు అఖిల్ మరియు దీప్తిప్రియ మరియు అర్చనలకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అదేవిధంగా అంజయకు కుమారుదు అఖిల్ వివాహానికి ఎమ్మెల్యే తూమాటి మాధవరావు సైతం హాజరై వధూవరులును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర, అనుమోలు రాములు, చుండి సర్పంచ్ సతీష్, మాజీ సర్పంచ్ కామినేని నరసింహం, వైసీపీ నేతలు గోపి, రాధాకృష్ణ, ఇంటూరి హరిబాబు, పెయ్యల మల్లికార్జున, ఎల్లయిసీ మాల్యాద్రి, కాకు వెంకటస్వామిలతోపాటు పలువురు సర్పంచ్‌లు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## రక్షకబటులకు ఏకరూప దుస్తులు పంపిణీ

**వింజమూరు, అక్టోబర్25, ప్రభాతవార్త :** వింజమూరు, కలిగిరి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న పోలీస కానిస్టేబుల్స్‌కు, హోంగార్డ్సుకు ఏకరూప దుస్తులను కెజిఆర్‌విఎస్ ట్రస్ట్ ఫౌండర్ శబరీనాథ్‌జ్యూయలరీ యజ మానులు కొండా వెంకటప్రసాద్, కొండా శ్రీనివాసులు అందజేశారు. దసరా సందర్భంగా ప్రతి ఏటా చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ ఏడాది కీర్తిశేషులు కొండా గరుడయ్య, కొండా చలమయ్యల జ్ఞాపకార్థం వింజమూరు మండల పరిధిలో అనేక సేవా కార్యక్రమాలను చేస్తారని గతంలో కూడా అనేక మందికి విద్య, వైద్యం ,ఆరోగ్యపరమైన సహకారాలు అందించారు. నిరంతరం శాంతిభద్రతలను కాపాడే పోలీసు సిబ్బందిని గౌరవించాలనే ఉద్దేశంతో తమవంతు ఏకరూప దుస్తులను 30మందికి అందజేశారు.

## ఉప్పలపాడులో రామలయ నిర్మాణానికి విపిఆర్ శంఖుస్థాపన



**అనంతసాగరం, అక్టోబర్25, ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు లో గతంలో రామాలయం శిథిలా వస్థలో ఉండడంతో ఆ ఆలయాన్ని జీర్ణోద్ధరణచేసి నూతన రామాలయ నిర్మాణానికి బుధవారం ప్రనముఖ కాంట్రాక్టర్ ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి సొంత నిధులతో శంఖుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో అర్చకులు పురు షోత్తమాచారి, గ్రామ నాయకులు బొద్దుకూరు వెంకటేశ్వర్‌రెడ్డి, మహేష్‌రెడ్డి , నర్సింహారెడ్డి, శ్రీని వాసులురెడ్డి, చెన్నారెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల డిఎపై సిఎం, ఎమ్మెల్సీలకు అభినందనలు

**అనంతసాగరం, అక్టోబర్25, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగులకు డిఎ ప్రకటించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్‌జగన్మోహన్‌రెడ్డికి ఆత్మకూరు నియోజకవర్గ వైసిపి టిఎఫ డివిజన్ అధ్యక్షుడు మెట్టుకూరు సుబ్బారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డిఎకు ముఖ్యమంత్రి జగన్మోహరెడ్డితో మాట్లాడి కృషి చేసిన ఎమ్మెల్సీ కల్పతలారెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రితో పలు విషయాలపై చర్చించారు.

## మస్తాన్‌బీ కుటుంబానికి 10వేలు ఆర్థికసాయం

**ఆత్మకూరు, అక్టోబర్25, ప్రభాతవార్త :** ఆత్మకూరులోని పెద్ద మసీదు ప్రాంతంలో బుధవారం మృతిచెందిన మస్తాన్‌బీ కుటుంబసభ్యులకు నిత్య అన్నదాత శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచిపరమేశ్వర్‌రెడ్డి 10వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కె.వి.శేషారెడ్డి, కుదుముల సుధాకర్‌రెడ్డి, రాంపల్లి ప్రసాద్‌రెడ్డి ,అచ్చోలు నర్సింహారెడ్డిలు పాల్గొన్నారు.

## ఎస్ఐ పద్మపై అట్రాసిటీ నమోదు చేయాలి



నెల్లూరు అక్టోబర్ 25, ప్రభాతవార్త-వైద్యం కృష్ణా జిల్లా మోపిదేవి మండలం కే కొత్తపాలెంలో ఎస్టీ బాలిక, ఎస్టీ మహిళలపై ఆ గ్రామ వైసీపీ కన్వీనర్ మత్తి రాజాచంద్, మోపిదేవి పోలీస్‌స్టేషన్ ఎస్ఐలు జరిపిన దాడులను భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోట్లూరి శ్రీని వాసులు, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు చచ్చల ప్రసాద్‌లు తీవ్రంగా ఖండించారు. బుధవారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న భారతీయ జనతా పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో శ్రీనివాసులు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలిక, మహిళను తీవ్రంగా కొట్టిన సంఘటనలో రాజాబాబును అరెస్టు చేసి 14రోజులు రిమాండ్ విధించిన న్యాయస్థానం తీసుకున్న చర్యలను తాము స్వాగతిస్తున్నామని, ఒక కేసులో ఎలాంటి విచారణ లేకుండా, న్యాయ అన్యాయాలను పరిశీలించకుండా ఎస్ఐ ఇష్టానుసారం కొట్టడం దారుణమన్నారు. అలాగే ఎస్ఐ పద్మపై కూడా ఈ కేసులో ముద్దాయిగా పరిగణిస్తూ ఆమెను సస్పెండ్ చేసి ఆమెపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి విచారించాలని వారు డిమాండ్ చేశారు.

## ఆదాల జన్మదినాన్ని పురస్కరించుకుని రోగులకు పండ్లు పంపిణీ చేసిన స్వర్ణ వెంకయ్య



**నెల్లూరు అక్టోబర్ 25, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం నగరంలోని దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ పెద్దాసుపత్రిలోని రోగులకు రైల్వే బోర్డు సభ్యుడు, మాజీ కార్పొరేటర్ స్వర్ణా వెంకయ్య పండ్లు, పాలు, రొట్టెలను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో పాలకుర్తి రవి, కామాక్షమ్మ, బల్లి వెంకయ్య, సాల్మన్‌బాబు, కృష్ణ, ఎం, శ్రీనివాసులు, సిహెచ్, శ్రీనివాసులు, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే 25వ డివిజన్ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎస్,కె నవాబ్‌జాన్, అద్వర్యంలో నగరంలోని ప్రగతి ఛార్టీటబుల్‌టస్ట్‌లో చిన్నారులకు ఉదయం అల్పాహా రం అందజేస్తారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా స్వర్ణా వెంకయ్య హాజరైన్నారు. ఈ కార్యక్రమంలో ఖాదర్‌భాష, రాము తదితరులుపాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారాన్ని విజయవంతం చేయాలి



**నెల్లూరు అక్టోబర్ 25, ప్రభాతవార్త-వైద్యం** రానున్న నవంబర్ 1వ తారీఖు నుంచి తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు కలిసి చేపట్టనున్న ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని బాబుతో నేను కార్యక్రమాన్ని 47వ డివిజన్ ఇన్‌చార్జ్ డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాజకీయంగా రానున్న ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే జగన్ చంద్రబాబుని జైల్లో అక్రమంగా పెట్టించాడని మండిపడ్డారు. కోడికత్తి డ్రామాకి నేటితో ఐదేళ్ల అయిందని, కత్తితో పొడిపించుకున్న జగన్ సీఎం అయ్యాడని, పొడిచిన వాడికి బెయిలు రాకుండా చేశాడని, కుట్లు వేసిన డాక్టర్ కేబినెట్ ర్యాంకు పొందాడని, స్కెచ్ గేసినోడు జడ్పీ చైర్మన్ పదవి అందుకున్నాడని, అయితే నమ్మిన ప్రజలను జగన్ నట్టేటముంచేశాడని విమర్శించాడు. కార్యక్రమంలో కల్వకుంట భాస్కర్, రెహమాన్, సరోజనమ్మ, పద్మాబాయి, పవిత్ర, మునిశేఖర్, సీమకుర్తి వెంకటేశ్వర్లు పూంగవనం శివ, కంచి క్రిష్ణ, పోలినేని నాగేశ్వరరావు, సిద్ధకళాచారి, సుదా, సాయిక్రిష్ణ, చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**నెల్లూరు సిటీ, అక్టోబర్ 25, ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాక ర్‌రెడ్డి జన్మదిన వేడుకలు నెల్లూరులో అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి. మినీ బైపాస్ రోడ్డులోని ఎంపీ కార్యాలయంలో అభిమానులు, నేతలు, కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి కార్యాల యానికి చేరుకుని తమ ప్రియతమ నేత ఆదాల ప్రభాకర్‌రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. సర్వ మత ప్రార్ధనలు చేసి ఆశీర్వచనాలు అందించారు. భారీ గజమాలతో, శాలువాలతో ఘనంగా జన్మదిన శుభా కాంక్షలు తెలియజేస్తూ తమ అభిమానాన్ని, విశ్వాసాన్ని చాటుకున్నారు. బాణా సంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, రాజ్యసభ సభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్, మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిశీలకులు మెట్టుకూరు ధనంజయరెడ్డి, ఆనం జయకుమార్‌రెడ్డి, నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ పోలు బోయిన రూప్ కుమార్ యాదవ్, నెల్లూరు గ్రామీణ నియోజకవర్గంలోని రూరల్ మండలానికి చెందిన ఎం పీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, నెల్లూరు నగరంలోని కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జిలు, క్లష్టర్ ఇన్‌ఛార్జిలు, జిల్లా పార్టీ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, జేసీఎస్ కన్వీనర్లు, పలువురు అధికారులు, ఎంపీ ఆదాల అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సన్నిహితులు తదితరులు భారీ సంఖ్యలో హాజరై ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదాలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మన ఎమ్మార్పీఎస్ నేతలు



**నెల్లూరు టౌన్, అక్టోబర్ 25, ప్రభాతవార్త** నెల్లూరు ఎంపీ, నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డిని బుధవారం మన ఎమ్మార్పీఎస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. నగరంలోని మినీ బైపాస్‌లోని ఆదాల క్యాంపు కార్యాలయంలో మన ఎమ్మా ర్పీఎస్ వ్యవస్థాపక వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లాల శ్రీనివాసులు, మహిళా విభాగం అధ్యక్షురాలు పల్లాల సునీత పలువురు ఎమ్మార్పీఎస్ నేతలు ఆదాల ప్రభాకర్‌రెడ్డి జన్మదినాన్ని పురష్కరించుకొని శాలువా కప్పి గజమాల ధరింపజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పొలాల శ్రీనివాసులు మాట్లాడుతూ అభివృ ద్ధికి మారుపేరుగా ఉన్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి మరిన్ని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని, భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఉన్నత పదువులు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మన ఎమ్మార్పీఎస్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకులూరు శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి సిద్దవరపు పెంచలయ్య, యూత్ జిల్లా అధ్యక్షులు వనంకుమార్, సర్వేపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కాకులూరి సీనయ్య, గుంటి వెంకటేశ్వర్లు, చెంచయ్య, జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఎంతో ఉపయోగకరం



**కోవూరు, అక్టోబర్25 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరమని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని సచివాలయంలో బుధవారం జగన న్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ధనవం తులకే పరిమితమైన కార్పొరేట్ స్థాయి వైద్యసేవలను పేద ప్రజల ముంగిటికే అందించేలా ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవన్నారు. ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజల ముంగిటికే అందిస్తున్న ప్రభుత్వం తమదే అన్నా రు. ప్రజలు కూడా గత ప్రభుత్వాలు ఏమి చేశాయి.. ప్రస్తుత ప్రభుత్వం ఏమి చేస్తుంది అనేది బేరీజు వేసు కోవాలన్నారు. గతంలో పింఛన్ల కోసం పంచాయతీ కార్యాలయం చుట్టూ ఎండలో నిలబడాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం అటువంటి పరిస్థితి లేకుండా వేకువజామునే తలుపు తట్టి మరీ వలంటీర్లు పింఛన్లు అందిస్తున్నారన్నారు. ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ, 108 వంటి వినూత్న పథకాలు ప్రవేశపెడితే ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల్లోనే మెరుగైన వైద్యసేవలు ప్రజల ముంగిటికే అందించేలా వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పుడూ ఆదరించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని, కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిని గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్ర మంలో ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, సర్పంచ్ లక్ష్మీకు మారి, వైస్ సర్పంచ్ మోషా, ఎంపీడీవో శ్రీహరి, నేతలు కె. ప్రసాద్, జ్యోతి , శ్రీనివాసులురెడ్డి, చెన్నారెడ్డి, పద్మావతి, వైద్యులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఉన్నారు.

## గహాన్ నిశ్చితార్థానికి హాజరైన పట్టాభిరామిరెడ్డి

నెల్లూరు అక్టోబర్ 25, ప్రభాతవార్త-వైద్యం గొలగమూడి రోడ్డులో ఉన్న విపిఆర్ కన్వెషన్ సెంటర్లో జరిగిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ నాయకుడు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, కుమారుడు బొమ్మి రెడ్డి గహాన్‌రెడ్డి నిశ్చితార్థ వేడుకలో, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పాల్గొని, కాబోయే వధూవరులని అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

## దువ్వూరు వద్ద రోడ్డు ప్రమాదం





**సంగం అక్టోబర్ 25 ప్రభాతవార్త** సంగం మం డలం దువ్వూరు సమీపంలో జాతీయ రహ దారిపైన ఆటో, కారు ఢీకున్న సంఘటనలో 8 మందికి గాయాలు అయ్యాయి. మైపాడు బీచ్‌కి వెళ్లి సంగం వైపు వస్తున్న ఆటోను డిసిపల్లి నుండి నెల్లూరు వైపు వెళుతున్న కారు డీకొనగా ఆటోలో ఉన్న ఎనిమిది మందిలో 7 మందికి స్వల్పగాయాలు కాగా, ఒక్కరికి తీవ్రగాయాలు అ య్యాయి. క్షతగాత్రులను బుచ్చిరెడ్డిపాళెం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సంగం పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.